# ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం

రెండవ తరగతి





# భారత సంవిధానము

## పార్ట్ – IV A

## ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష ప్రాంతీయతత్త్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్ద్రత.
హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టి కృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరం కృషి సల్పుట.


కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ ఆరు నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

ప్రభుత్వ తీర్మానం క్రమసంఖ్య : అభ్యాస్ 2116/(క్ర.సం.43/16) ఎస్.డి.-4 తేది 25.04.2016 ప్రకారం స్థాపించబడిన సమన్వయ సమితి యొక్క తేది 19/03/2019 రోజు సమావేశంలో ఈ పాఠ్యపుస్తకమును 2019-20 విద్యా సంవత్సరం నుంచి నిర్దేశించుటకు గాను అనుమతి ఇవ్వబడింది.

# ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం

## (ఆరోగ్యము మరియు శారీరక శిక్షణ, కార్యానుభవము, కళాశిక్షణ)

## రెండవ తరగతి



మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004.

MB33AC

మీ స్మార్ట్‌ఫోన్‌తో DIKSHA APP ఉపయోగించి పాఠ్యపుస్తకం మొదటి పుటలోని QR CODE ను స్కాన్ చేసిన డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు పాఠ్యపుస్తకంలో విషయానుసారంగా ఇవ్వబడిన ఇతర QR CODEల ద్వారా అధ్యయన-అధ్యాపనలకు ఉపయుక్తమగు దృశ్య-శ్రవణ సాహిత్యం లభిస్తుంది.

ప్రథమ ప్రచురణ: 2019
పునర్ముద్రణ: 2022

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004.
ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వ హక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థవి. ఈ పుస్తకము నందలి ఏ భాగమును సంచాలకులు, మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థ వారి లిఖిత అనుమతి లేకుండా ఉటంకించటం చేయరాదు.

**'ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం' విషయ సమితి**

1. శ్రీ. జి. ఆర్. పట్వర్ధన్, (అధ్యక్షులు)
2. ప్రొ. సరోజ్ దేశ్‌ముఖ్
3. శ్రీ. ప్రకాశ్ పారఖే
4. శ్రీ. సునిల్ దేసాయ్
5. శ్రీ. ముకుల్ దేశ్‌పాండే
6. శ్రీ. సంతోష్ థళే
7. శ్రీమతి. రశ్మీ రాజ్‌పూర్కర్
8. శ్రీ. విద్యాధర్ మాత్రే
9. శ్రీ. నాగసేన భాలేరావ్
10. శ్రీమతి. వందన ఫడతరే
11. శ్రీ. జ్ఞానేశ్వర్ గాడగే
12. డా. అజయ్‌కుమార్ లోళగే, (కార్యదర్శి-సభ్యులు)

**'ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం' అధ్యయన మండలి**

1. డా. విశ్వాస్ యెవలె
2. శ్రీ నిలేశ్ ఝాడే
3. శ్రీమతి. ఉజ్వల నాందఖిలే
4. శ్రీ. శంకర్ శహాణే
5. శ్రీ. అశ్విన్ కినార్కర్
6. శ్రీ. అరవింద్ మోఢవే
7. శ్రీ. అమోల్ బోధే
8. శ్రీ. ప్రకాశ్ నేత్కే
9. శ్రీ. హిరామణ్ పాటిల్
10. శ్రీ. ప్రవీణ్ మాళీ
11. శ్రీమతి. నితాలీ హరగుడే
12. శ్రీమతి. కిశోరి తాంబోళీ
13. శ్రీమతి. ఆసావరి ఖాన్‌ఝోడే
14. శ్రీమతి. ప్రాజక్తా ధవళే
15. శ్రీ. జ్ఞానీ కులకర్ణీ
16. శ్రీమతి. సుజాత పండిత్
17. శ్రీ. అశోక్ పాటిల్
18. శ్రీ. సోమేశ్వర్ మల్లికార్జున్
19. శ్రీ. అశ్ఫాక్ ఖాన్ మన్సూరీ

**ముఖచిత్రం**
శ్రీ. సునిల్ దేసాయి,
శ్రీమతి ప్రజ్ఞ కాళే

**చిత్రములు మరియు అలంకరణ**
శ్రీ. శ్రీమంత్ హోన్‌రావు
శ్రీ. ప్రతాప్ జగతాప్
శ్రీ. రాహుల్ పగారే

**సంయోజకులు** : **డా. అజయ్‌కుమార్ లోళగే**
విశేషాధికారి కార్యానుభవం,
ఇం. విశేషాధికారి కళలు మరియు
ఇం. విశేషాధికారి ఆరోగ్యం మరియు శారీరక శిక్షణ, పాఠ్యపుస్తక నిర్మితి సంస్థ, పుణె

**అనువాద సంయోజకులు** : **డా. తులసీ భారత్ భూషణ్**
విశేషాధికారిణి-తెలుగు, పాఠ్యపుస్తక సంస్థ, పుణె

**అనువాదం** : **శ్రీ శంకరయ్య బాలయ్య బొడ్డు**
**సమీక్ష** : **శ్రీ బి. విజయభాస్కర్ రెడ్డి**
**అక్షరకూర్పు** : కేసన్ లాంగ్వేజ్ బ్యూరో, (ముంబయి)
**నిర్మితి** : **శ్రీ. సచ్చితానంద ఆఫళే**
ముఖ్య నిర్మితి అధికారి
**శ్రీ ప్రభాకర్ పరబ్**
నిర్మితి అధికారి
**శ్రీ శశాంక్ కణికదళే**
సహాయక నిర్మితి అధికారి
**కాగితం** : 70 జి.ఎస్.ఎమ్. క్రీమ్‌వోవ్
**ముద్రణాదేశం** :
**ముద్రకులు** :

**ప్రకాశకులు**
**శ్రీ. వివేక్ ఉత్తమ్ గోసావి**
**నియంత్రకులు,**
పాఠ్యపుస్తక నిర్మితి సంస్థ,
ప్రభాదేవి, ముంబయి-25.

# భారత సంవిధానము

## ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య**
**సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ**
నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,**
**ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి**
**మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# ప్రస్తావన

బాల మిత్రులారా,

మీ అందరకు రెండవ తరగతిలోకి స్వాగతం. **'ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం'** ఈ పుస్తకాన్ని మీరు కింది తరగతిలో అభ్యసించారు. ఇప్పుడు **'ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం'** రెండవ తరగతి నూతన పుస్తకాన్ని మీకు అందించుచున్నందులకు చాలా సంతోషంగా ఉంది.

కొత్త వస్తువులు తయారు చేయుట, పాటలు పాడుట, కథలు వినుట, ఆటలాడుట అనిన మీకు చాలా ఇష్టం. వీనితోబాటు వాద్యములను వాయించుట, నృత్యం చేయుట–నాటకములు వేయుట, చిత్రములు గీయుట, అతికించుట,రంగులు వేయుట, కొత్త ఆటలు కనుగొనుట మీకు చాలా ఇష్టం కదూ !

ఈ అంశాలన్నీ ఈ 'ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం' పాఠ్యపుస్తకం ద్వారా పూర్తి చేయుటకు అవకాశం లభిస్తుంది. వివిధ శారీరక కదలికలు చేయుట, నూతన ఆటలు మరియు పరుగు పందేలను కనుగొనుట, సాధారణ రాఖీ, కాగితపు గిరకలు, ఎండిన పుష్పములు, ఆకులతో అందమైన ఆకృతులు తయారు చేయుట, కథలు, సంభాషణలు, కవితలు, ప్రహేళికలు, రంగులపని, శిల్పాలు, వాయిద్యాలు పరిచయం చేసుకోవడం సాధ్యమగును. పై ఉపక్రమాల ద్వారా మీరు గొప్ప వేడుక చేసుకొంటారు. తయారు చేసిన నూతన వస్తువులతో చిన్నపాటి ప్రదర్శన నిర్వహించవచ్చును. కొన్ని వస్తువులు ఇతరులకు కూడా కానుకగా ఇవ్వవచ్చును. తద్వారా మీకు ఆనందం, మెప్పు తప్పకుండా లభిస్తుంది. కొంచెమేమిటి? మీరు మొత్తం జీవనాన్నే విద్యతో జోడించుతారు.

**'సమత ద్వారా సమానత్వం'** అను సిద్ధాంతం ప్రకారం తరగతిలోని వారందరు ఆధునికతను ఆధారంగా చేసుకొని అధ్యయనం కొనసాగిస్తారు. మీవంటి గుణశీల, కృతిశీల విద్యార్థులకు తమను తాము వ్యక్తపరచుకోవడానికి ఈ పుస్తకం ఒక ఉత్తమ సాధనం అవుతుంది. పదండి, కృత్యభరిత అధ్యయన అనుభవం పొందుదాం!

ఈ పుస్తకంలో కొన్ని పుటల క్రింద క్యూ.ఆర్. కోడ్‌లు ఇవ్వబడినవి క్యూ.ఆర్. కోడ్‌ల ద్వారా లభించిన సమాచారం కూడా మీకు చాలా నచ్చుతుంది. ఈ పాఠ్యపుస్తకాన్ని అర్థం చేసుకొంటున్నప్పుడు పుస్తకంలో నచ్చిన, మరియు ఇంకను ప్రాధాన్యం ఇవ్వవలసిన అంశాలను మీ అభిప్రాయ రూపంలో తెలియజేయడం మరచిపోకండి.

**'ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం',** అను పాఠ్యపుస్తకంలోని అన్ని ఉపక్రమాలను ఉత్సాహంగా, విజయవంతంగా పూర్తి చేయుటకై మీ అందరకు మనఃపూర్వక శుభాకాంక్షలు.

**(డా. సునిల్ మగర్)**

**సంచాలకులు**

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు

పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె–4

పుణె

తేది : 6 ఏప్రిల్ 2019

భారతీయ సౌర దినం : 16 చైత్రం, శకం 1941

# ఉపాధ్యాయుల కొరకు

'కళాశిక్షణ', 'కార్యానుభవం', 'ఆరోగ్యం మరియు శారీరక శిక్షణ' ఈ మూడు విషయాలను క్రమంగా **ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం** అను పేరుతో పాఠ్యపుస్తకంలో కూర్చడం జరిగింది. ఉపాధ్యాయులు సులభకులుగా (facilitator) భూమిక పోషిస్తూ ఇవ్వబడిన సూచన ప్రకారం, వ్యక్తిగత కాల్పనికత నుంచి ఉపక్రమాలను పూర్తి చేయించవలయును. మూడు విషయాలు పరస్పరం వానితో బాటు భాష, గణితం, పరిసరాల అధ్యయనం ఈ విషయాలతో అనుబంధాన్ని సాధించవచ్చును. సమూహ పద్ధతితో విద్యార్థులకు ఆనందదాయక అనుభవాన్ని ఇవ్వవచ్చును. వాటి అధ్యయనాన్ని జీవనంతో జోడించవచ్చును. ఆ అనుభవం జీవితాంతం ఉపయోగపడు విధంగా ఉత్తమమైన ఉపక్రమాలు ఈ పాఠ్యపుస్తకంలో సమకూర్చబడినవి. ఉపక్రమాలను పూర్తి చేయించుటకొరకు మీరు ఆయా విభాగాలలో నిష్ణాతులైన తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, ఆటగాళ్ళు, పారిశ్రామిక విశ్వంలోని కార్మికులు, కళాకారుల సహాయం తీసుకోవచ్చును. అంతేకాకుండా సాంకేతిక సమాచార ఆధునిక సాధనాలను కూడా ఉపయోగించవచ్చును.

**'ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం'** ఈ పాఠ్యపుస్తకంలో కేవలం కళాశిక్షణ, కార్యానుభవం, ఆరోగ్యం మరియు శారీరక శిక్షణ ఈ విషయాలకు సంబంధించిన ఉపక్రమాల సంకలనం చేయడమే గాక విద్యార్థులకు వివిధ శైక్షణిక అనుభవాలు కల్పించడం కొరకు చాలా రంగురంగుల చిత్రాలు, ఉపాధ్యాయుల కొరకు స్పష్టమైన సూచనలు తెలుపడం జరిగింది. రెండవ తరగతి విద్యార్థుల లేఖనం, పఠనం అను సామర్థ్యాలు అంతగా అభివృద్ధి చెంది ఉండవు. కాని ఆ క్రియలవైపు మెల్లగా మళ్ళించుటకు, విద్యను అధిక మనోరంజకంగా చేయుటకు ఇది మంచి మార్గం.

ఈ పాఠ్యపుస్తకం ద్వారా ఒకదానికొకటి పూరకమైనటువంటి రేఖలు, ఆకారాలు, చిత్రాలు గీయుట, దిద్దుట, అక్షరాల మలుపులు, కోలాజ్, మట్టిపని, అందుబాటులోనున్న వస్తువుల అందమైన ఆకృతుల నిర్మాణం, జలసాక్షరత, విపత్తు నిర్వహణ ద్వారా ప్రకృతి వైపరీత్యాల పరిచయం, వృత్తి విద్యవైపు మళ్ళించే ఉత్పాదక ఉపక్రమాలు, రవాణా సురక్ష, సమాచార సంప్రేషణ (ప్రసారం) సాంకేతికత పరిచయం, వివిధ శారీరక కదలికల సాధారణ వ్యాయామం, స్వచ్ఛత, ఆటలు, పరుగు పందేలు మరియు జీవితంతో విద్యను జీవితాంతం జోడించేటువంటి ఉపక్రమాలు పొందుపరచబడినవి. ఈ పాఠ్యపుస్తకం పిల్లలకొరకు కావడం వలన అందులో పాఠ్యప్రణాళిక, ఉద్దేశాలు, క్షేత్రాలు మరియు అన్ని ఉపక్రమాలు పొందుపరచబడలేదు. వాటిని అర్థం చేసుకొనుటకు పాఠ్యపుస్తక సంస్థ తయారు చేసిన ఉపాధ్యాయుల హస్తపుస్తకమును సందర్భసాహిత్యంగా ఉపయోగించుకొనవచ్చును.

విశేష విద్యావసరాలు కలిగిన బాలపట్ల ఎలాంటి భేదభావం చూపకుండా సమావేశిత విద్యద్వారా విద్యార్థులందరిని సమానంగా ముఖ్య జీవన స్రవంతిలోకి తెచ్చి వారిని విద్యలో నిరంతరం కొనసాగించే ప్రయత్నం అన్ని ఉపక్రమాల నిర్వహణ ద్వారా చేయవచ్చును. ప్రతి అంశం యొక్క శీర్షిక, చిత్రాలతో కూడిన ఏర్పాటు, ఉపాధ్యాయులు-తల్లిదండ్రుల కొరకు మార్గదర్శక సూచనలు, విద్యార్థులు అభివ్యక్తం కావడానికి నా కృత్యం కొరకు ఖాళీ స్థలం పుస్తకం యొక్క విశిష్టత అని చెప్పవచ్చును. ప్రతి విద్యార్థి నచ్చిన విధంగా, స్వతంత్రంగా సాధన చేసి కౌశల్యం సంపాదించుటకు, భాగస్వామిఅగుటకు అవకాశం లభించును. అందుకోసం మీరు వాటి ఉపక్రమాలకు సంబంధిచిన ప్రతి కృత్యాన్ని స్వీకరించండి.

**'ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం' మూడు విషయాలు ఒకే పుస్తకంలో పొందుపరచినప్పటికి వాటి ఉపక్రమాలు మరియు మూల్యాంకనం నిర్ధారిత పీరియడ్ల ప్రకారం స్వతంత్రంగా (వేరుగా) చేయండి.** భాషా, గణితం, పరిసరాల అధ్యయనం మొదలగు విషయాలతో సమన్వయాన్ని సాధించండి. ఉపక్రమాల నిర్వహణలో వెసులు బాటును కలిగించి తరగతి రచనలో మార్పు, క్షేత్ర సందర్శనాల ఏర్పాటు, సాంకేతిక సమాచార సాధనాలను వాస్తవికంగా ఉపయోగించవచ్చును. అధ్యయన అధ్యాపన ఉద్దేశాల పరిణామాన్ని తెలుసుకొనుటకు అభిలక్షణాలను (criteria) నిర్ణయించుకొని నిరంతర సమగ్ర మూల్యా కన సాంకేతికతను ఉపయోగించవచ్చును. విశేషావసరాలు కలిగిన విద్యార్థుల మూల్యాంకనం చేస్తున్నపుడు సరియైన జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యార్థుల నుంచి మెరుగైన పనిని ఆశించకుండా వారికి అభివ్యక్తి మరియు కృతియుక్త భాగస్వామ్యపు అవకాశం కల్పించడం అపేక్షించనైనది.

విద్యావిలువలు నాటడం కోసం మీలోని ఎందరో ఉత్సాహవంతులైన ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలలో నూతన అనుభవాన్ని ఇచ్చే ఉపక్రమాలను అమలు చేస్తారు. వాటి వివరాలు గల ఛాయా చిత్రాలు, వీడియోలు మండలికి పంపడం మరచిపోకండి. మీ నూతనోపక్రమాలు, నూతన సూచనలకు స్వాగతం. పాఠ్యపుస్తకంలోని ఉపక్రమాలు, పూరక ఉపక్రమాలు విజయవంతంగా పూర్తి చేయుటకు మీ అందరకు హృదయపూర్వక శుభాకాంక్షలు!

**'ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం'**
**విషయ సమితి మరియు అధ్యయన మండలి,**
పాఠ్యపుస్తక సంస్థ, పుణె

| ఆడుదాం | చేద్దాం | నేర్చుకొందాం |
|---|---|---|
| Learning by Playing | Learning by Doing | Learning by Art |

# ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం రెండవ తరగతి అధ్యయన ఫలితాలు

| క్ర.సం. | విషయం | విభాగం | అధ్యయన ఫలితాలు |
|---|---|---|---|
| 1 | ఆడుదాం | 1. ఆరోగ్యం | ● మంచి ఆరోగ్యపుటలవాట్లు అర్థం చేసుకొని వాటిని పాటించును.<br>● ఆటస్థలానికి సంబంధించిన విషయాల గురించి తెలుసుకొనును. |
| | | 2. వివిధ కదలికలు మరియు సరియైన శారీరక స్థితి | ● సరియైన శారీరక స్థితిలో ఉంటూ వివిధ కదలికలను సాధన చేయును. |
| | | 3. ఆటలు మరియు పరుగు పం దేలు | ● వివిధ రకాల ఆటల్లో అభిరుచి కలిగియుండును. పరుగు పందెంలో భాగస్వామి యగును. |
| | | 4. కౌశల్యాత్మక ఉపక్రమాలు | ● కౌశల్యాత్మక ఉపక్రమాలను సాధన చేయును. |
| | | 5. వ్యాయామం | ● అన్ని కీళ్ళు, కండరాలను ఉత్తేజపరచుటకు సరియైన వ్యాయామం చేయును. |
| 2 | చేద్దాం | 1. అవసరానుకూల ఉపక్రమాలు<br>● జలసాక్షరత<br>● విపత్తు నిర్వహణ | ● తరగతిని అలంకరించి దినవిశేషము మరియు పరిసరాలలోని చిన్న తరహా పరిశ్రమల గురించి తెలుపును.<br>● నీటి యొక్క వివిధ ఉపయోగాలను తెలుపును. నీటికి సంబంధించిన బాలగేయాలు, కథలు, నీటిని నిలువ చేయు వనరులను తెలుపును. చిత్రములకు రంగులు వేయున ు.<br>● భూకంపాలు, వరదలు, సునామీ, దావానలం, పిడుగు పడుట వంటి విపత్తుల చి త్రాలను గుర్తించును. |
| | | 2. అభిరుచి పూరక ఉపక్రమాలు | ● పరిసరాలలో లభించే వస్తువులనుంచి ఆధునికతను జోడిస్తూ అభిరుచి ప్రకారం వస్తువులను తయారు చేయును. |
| | | 3. కౌశల్యాధారిత ఉపక్రమాలు | ● అవసరాలు మరియు సమస్యలు వీటికి సంబంధించిన కౌశల్యభరిత సమాజోపయోగ వస్తువులను నిర్మించును. |
| | | 4. ఐచ్ఛిక ఉపక్రమాలు ఉత్పాదక ఉపక్రమాలు<br>● కూడు, గుడ్డ, నీడ<br>● ఇతర క్షేత్రాలు–పశుపక్షుల పెంపకం | ● ఉత్పత్తికి కావలసిన ప్రాథమిక కౌశల్యాలను నేర్చుకొని పరిమిత ఆర్థిక ఉత్పత్తి చేయగలిగే ఉపక్రమాలలో పాల్గొనును<br>● కూడు, గుడ్డ, నీడ వీటికి సంబంధించిన ఉపక్రమాలలో పాల్గొనును<br>● వివిధ పెంపుడు జంతువులను, పక్షులను గుర్తించును. వాటి ఉపయోగాలను తెలుపును.<br>● చిత్రాల ద్వారా జంతువులు, పక్షుల అవయవాలను తెలుపును. |
| | | 5. సాంకేతిక పరిజ్ఞాన రంగం, రవాణా సురక్ష | ● కంప్యూటర్ యొక్క వివిధ భాగాలు గుర్తించి బాహ్యభాగాలను ఉపయోగించును.<br>● రవాణా నియమాలను అర్థం చేసుకొనును. |
| 3 | నేర్చుకొం దాం | 1. చిత్రాలు | ● అభిరుచి ప్రకారం గీతలుగీయును. ఆ విధంగా గీసిన భాగంలో వృత్తం, త్రిభుజం, చతుర్భుజాలు గీసి రంగులు నింపును. సరియైన విధంగా బిందువులను కలిపి రంగులు వేయును<br>● రేఖల యొక్క వివిధ ఆకారాలనుంచి సులభమైన ఆకారాలను గీయును అదేవిధంగా నగిషీపని చేయును.<br>● ముద్రణపని, అతికింపుపని (కోలాజ్)చేయును. రంగులను పరిచయం చేసుకొనును. చిత్రాలను రంగులతో నింపును. సులేఖనం కొరకు రేఖలను సాధన చేయును. |
| | | 2. శిల్పం | ● అతికింపుపని, మట్టిపని సహాయంతో వివిధ వస్తువులు తయారు చేయును. |
| | | 3. గానం | ● బాలగేయాలు, సమూహ గీతాలను లయబద్ధంగా పాడును. |
| | | 4. వాదనం | ● వివిధ వస్తువులను కొట్టి ధ్వనిని నిర్మించును.<br>● వాద్యాలను పరిచయం చేసుకొనును. లయబద్ధంగా చప్పట్లుచరచును. |
| | | 5. నృత్యం | ● చేతులను కాళ్ళను లయబద్ధంగా ఆడించును. బాలగేయాలు, సమూహ గీతాలపై అభినయంతో నృత్యం చేయును. |
| | | 6. నాటకం | ● దైనందిన జీవనంలోని కృత్యాల సహాయంతో అభినయం మరియు నటనను పరిచయం చేసుకొనును. ఆంగిక మరియు వాచక అభినయాన్ని ప్రదర్శించును. |

# విషయ సూచిక

## ఆడుదాం


| పాఠం | పుట |
|---|---|
| 1. ఆరోగ్యం | 1 |
| 2. వివిధ కదలికలు మరియు సరియైన శారీరిక స్థితి | 8 |
| 3. ఆటలు మరియు పరుగు పందేలు | 14 |
| 4. కౌశల్యాత్మక ఉపక్రమాలు | 22 |
| 5. వ్యాయామం | 26 |


## చేద్దాం


| పాఠం | పుట |
|---|---|
| 1. అవసరానుగుణ్య ఉపక్రమాలు | 31 |
| 2. అభిరుచి పూరక ఉపక్రమాలు | 39 |
| 3. కౌశల్యాధారిత ఉపక్రమాలు | 41 |
| 4. ఐచ్ఛిక ఉపక్రమాలు | 43 |
| 5. సాంకేతిక పరిజ్ఞాన రంగం | 60 |


## నేర్చుకొందాం


| పాఠం | పుట |
|---|---|
| 1. చిత్రం | 61 |
| 2. శిల్పం | 71 |
| 3. గానం | 74 |
| 4. వాదనం | 77 |
| 5. నృత్యం | 81 |
| 6. నాట్యం | 85 |

# 1. ఆరోగ్యం

## 1.1 నా దినచర్య



ఉదయాన్నే మేల్కొనుట



కాలకృత్యములు



పండ్లు తోముకొనుట



స్నానం చేయుట



తలను దువ్వుకొనుట



భోజనం చేయుట



దుస్తులు ధరించుట



పాఠశాలకు వెళ్ళుట



అభ్యసించుట



ఆటస్థలంలో ఆడుట




ఇంటి పనులు చేయుట



నిద్రించుట

## 1.2 చేతుల శుభ్రత




## నా కృత్యం

కింది వస్తువులను సరియైన విధంగా ఉపయోగించండి



సబ్బు



చేతి రుమాలు



వాష్ బేసిన్



ద్రవరూప సబ్బు
(లిక్విడ్ సోప్)

◆ చిత్రాలను పరిశీలించమని చెప్పి చర్చను కొనసాగించండి. ఆరోగ్యకరమైన అలవాట్ల ప్రాముఖ్యతను చెప్పండి. చేతుల శుభ్రత గురించి వివరించండి. తినుటకు ముందు, తరువాత అదే విధంగా మలమూత్రాల విసర్జన తరువాత చేయవలసిన చేతుల శుభ్రత గురించి చర్చను నిర్వహించండి.

## 1.3 నా ఆహారం



పండ్లు

కూరగాయలు





పప్పన్నం



రొట్టెలు



గింజల కూర (ఉసళ్)



పాలు



కొశింబీర్ (సలాడ్)



నీళ్ళు

### తరచుగా త్రాగవద్దు



చాయ్ (తేనీరు/టీ)



కాఫీ



శీతల పానీయాలు

### తరచుగా తినవద్దు



వడాపావ్



బర్గర్



పిజ్జా

◆వడ్డించిన ఆహారాన్ని పూర్తిగా తినే అలవాటు ప్రాముఖ్యతను తెలపండి. వివిధ పండ్లను తినమని చెప్పండి. కావలిసినన్ని నీళ్ళను త్రాగమని చెప్పండి. భోజనానికి ముందు, తరువాత చేతులను, నోటిని శుభ్రంగా కడుక్కోమని చెప్పండి.

## 1.4 చెడు అలవాట్ల నిషేధం

అధికంగా ఉపయోగించడం మానేద్దాం



మొబైల్



టి. వి.



వీడియో గేమ్

---

## 1.5 ప్రాథమిక చికిత్స



అతికింపు పట్టీ



పట్టీ



ప్రాథమిక చికిత్స పెట్టె



దూది




అయోడిన్



బ్యాండేజ్



లేపనం (ఆయింట్‌మెంట్)

## నా కృత్యం

**చదవండి, సరియైన గుర్తు ఉపయోగించండి** ✓ ✗

| | | | |
|---|---|---|---|
| కంచంలోని ఇష్టమైన, ఇష్టంలేని అన్ని పదార్థాలను భుజించును. | ☐ | ఇంటిలో ఎల్లప్పుడూ మొబైల్‌తో ఆడును | ☐ |
| అన్ని కూరలు తినడు | ☐ | ఇంటిలో ఎల్లప్పుడూ టి.వి చూస్తాడు | ☐ |
| నియమితంగా వ్యాయామం చేయును | ☐ | రోజంతా చాలా నీరు త్రాగును | ☐ |

- టి.వి, కంప్యూటర్, మొబైల్, వీడియోగేమ్‌లను అతిగా ఉపయోగించుట వలన కండ్లపై దుష్పరిమాణం పడుతుంది. కాబట్టి ఈ వస్తువులను చాలాసేపు చూడవద్దు. వీటితో ఆడుతూ సమయాన్ని వృథా చేయవద్దు. టి.విని దూరం నుంచి చూడండి మొదలగు వాని గురించి విద్యార్థులకు సూచనలు ఇవ్వండి.
- ప్రథమ చికిత్స పెట్టె గురించి వివరించండి. నా కృత్యం చేసిన తరువాత అవసరాన్ని బట్టి తగిన మార్గదర్శనం చేయండి.

## 1.5 శుభ్రత



పాఠశాల పరిసరాల శుభ్రత



ఇంటి పరిసరాల శుభ్రత




మరుగుదొడ్డి



చేతుల శుభ్రత







చెత్త కుండీలు

- పాఠశాల మరియు ఇంటి పరిసరాల శుభ్రత కొరకు ప్రేరణ కలిగించండి.
- మల మూత్రాలను ఆపుకోవద్దు. మరుగుదొడ్డిని ఉపయోగించమని తెలపండి. మలమూత్రాల విసర్జన తరువాత అధికంగా నీటిని ఉపయోగించండి, అవయవాలను, చేతులను శుభ్రంగా కడుక్కోండి. వ్యక్తిగత శుభ్రత ప్రాముఖ్యత గురించి చెప్పండి.
- గోళ్ళు, వెంట్రుకలు పెరిగితే కత్తిరించుకోవడం అదే విధంగా చర్మం, ముక్కు మరియు కండ్లను శుభ్రంగా ఉంచుకొమ్మని చెప్పండి.

## 1.6 శరీర అవయవాలు

**కింది పనులలో ఏ యే అవయవాల ఉపయోగం జరుగుతుందో చెప్పుకోండి చూద్దాం**



విసరుట



పైనున్న వస్తువులను ఎత్తుట



నడచుట



కింద ఉన్న వస్తువులను ఎత్తుట

- ఏ కృత్యం చేస్తున్నప్పుడు ఏ అవయవం ఉపయోగపడుతుంది. దాని గురించి చర్చించండి. కదలికలు మరియు కృత్యం చేస్తున్నప్పుడు కీళ్ళు కండరాలు వానిలో జరిగే కదలికలను అనుభవపూర్వకంగా తెలుసుకొనమని తెలపండి.
- అవయవాల పేర్లు చెప్పి వాటి ద్వారా జరిగే వివిధ క్రియలను తెలపమనండి.

Z7NWZ8

# 2. వివిధ కదలికలు మరియు సరియైన శారీరక స్థితి

## 2.1 వివిధ కదలికలు



ముందుకు వంగుట



ప్రక్కకు వంగుట



వెనుకకు వంగుట



మడమపై తిరుగుట




వంకరగా నడుచుట



మునివేళ్ళపై తిరుగుట

## నా కృత్యం







- పై కదలికలు చేయించండి. తిరుగుట, పైకెగురుట ఈ కదలికలను చేస్తున్నప్పుడు సురక్షితతపై దృష్టి సారించండి.
- విద్యార్థులను ఈ కదలికల సహాయంతో ఆటలు మరియు పరుగు పందేలలో పాల్గొనమని చెప్పండి.

## 2.2 అనుకరణాత్మక కదలికలు (జంతువుల నడకలు)




కుందేలు గంతు



కేంగరు గంతు



బాతు నడక



ఎండ్రకాయ (పీత) నడక



కోతి గంతు

### నా కృత్యం

వివిధ గంతులు, నడకలు చేసి చూడండి










- గంతులు, నడకల తగిన ప్రయోగాలను చూపించండి. ఈ నడకలు, గంతుల స్పర్థ వ్యక్తిగతంగా లేక జట్టుగా తీసుకోవచ్చును.
- సరియైన శరీర స్థితి గురించి సూచనలు ఇవ్వండి.

## 2.3 వస్తువులు మరియు తరగతి మిత్రులతోబాటు చేసే కదలికలు


### బంతి యొక్క (గంతు) టప్పాలు తీసుకొనుట



టప్పా పాస్



నేలపైన



గోడపైన



బంతిని కాలితో నెట్టుతూ తీసుకువెళ్ళడం



బంతిని కాలితో గట్టిగా తన్నడం

- పై కృత్యాలను చేయించండి. సహచరులకు సహాయపడే అలవాటును అటులనే సాధనతో చాలా మంచి కౌశల్యాలు పొందునట్లుగా ప్రోత్సహించండి. ఈ కదలికల ఆధారంగా చిన్న ఆటలు, పరుగు పందేలు ఏర్పాటు చేయండి.
- విజయం సాధించిన ఆటగాళ్ళను కరతాళ ధ్వనులతో అభినందించండి.

## 2.4 సరియైన శరీర స్థితి

కింది శరీర స్థితిని చూడండి. సరియైనచో ✓ గుర్తు సరికానిచో ✗ గుర్తు పెట్టండి.

నిలబడుట





సకులంముకులం (పద్మాసనం)







## నా కృత్యం

శరీరాన్ని సరియైన స్థితిలో ఉంచండి

రాయడం



చదవడం



పడుకోవడం



బల్లపై కూర్చుండుట



◆ సరియైన శరీరస్థితి గురించి సూచనలు ఇవ్వండి. రాస్తున్నపుడు, చదువు చున్నపుడు, బల్లపై కూర్చుండునప్పుడు శరీరస్థితి సరిగా ఉండు నట్లు దృష్టి పెట్టండి.

## 2.5 కవాతు సంచలనం

### సావధాన్ (అటెన్షన్)



ముందునుండి స్థితి



వెనుక నుండి స్థితి

### విశ్రామ్ (స్టాండ్ అట్ ఈజ్)



ముందునుండి స్థితి



వెనుక నుండి స్థితి



ఆరామ్ సే (స్టాండ్ అట్ ఈజ్)

- సావధాన్, విశ్రామ్ స్థితి యొక్క మెళకువలు సరియైన విధంగా అర్థం చేయించండి. ఆరామ్ సేలో శరీరాన్ని వదులుగా ఉంచమని చెప్పండి.
- సావధాన్, విశ్రామ్ చేస్తున్నపుడు ఎడమ కాలు కదిలిస్తున్నారా అను విషయంపై దృష్టి పెట్టండి. నేతృత్వ గుణములు గల విద్యార్థులకు తరగతి కవాతు సమయంలో సంచలనం చేయించే బాధ్యతను అప్పగించి కవాతు చేయించమని ప్రోత్సహించండి.

C4ARP4

# 3. అటలు మరియు పరుగు పందెం

## 3.1 మనోరంజక ఆటలు



గోనె సంచుల పరుగు పందెం



గాలి బుడగను ఎగురవేస్తూ తీసుకెళ్ళుట



త్రిప్పే దారంపై గంతులు



కుంటాట ఆడుతూ ఓడించుట



బంతిని తాకించే ఆట

- పై విధంగా వివిధ మనోరంజక ఆటలు ఆడించండి. విద్యార్థులందరు ఆటల్లో క్రియాశీలంగా పాల్గొనునట్లు చూడండి.
- విద్యార్థుల భద్రత దృష్ట్యా మైదాన వస్తువులు, ఇతర అంశాలపై దృష్టి పెట్టండి. దివ్యాంగులు, అనారోగ్యంగా ఉన్న విద్యార్థులకు కూడా సాధ్యమయ్యే అటలను ఆడించండి.

## 3.2 కూర్చొని ఆడే ఆటలు



బకెట్టులో బంతిని వేయుట



తోక పెట్టుట



కాగితపు కప్పుల పిరమిడ్



పిచ్చుక తుర్ర్



వస్తువులు గుర్తించుట

## నా కృత్యం

కింది ఆటలు ఆడి చూడండి



లుడో



చదరంగం



వైకుంఠపాళి

- మైదానంలో ఆడే పరిస్థితి లేనప్పుడు కూర్చొని ఆడే ఆటలు ఏర్పాటు చేయండి.
- కూర్చొని ఆడే ఆటలు ఆడిస్తున్నపుడు క్రియాశీలతకు అధిక ప్రాధాన్యత ఇవ్వండి.

## 3.3 స్థానిక మరియు సంప్రదాయ ఆటలు



చెమ్మ చెక్క (ఝుమ్మా)



కోలాటం (టిపరి)



లెఝిమ్

- పరిసరాలలోని స్థానిక మరియు సంప్రదాయ ఆటలను సాధన చేయించండి.
- సహజంగా లభించే వస్తువుల నుంచి వివిధ ఆటలను నిర్మించండి.

## 3.4 వివిధ ఆటలు

### కండరాల దృఢత్వపు ఆటలు



ఒక కమ్మీపై వ్రేలాడుట



తాడును పట్టుకొని ఊగుట



ఊడలకు వ్రేలాడుట

### కండరాల పటుత్వపు ఆటలు



బంతిని విసరుట



కుంటే ఆట (లంగిడీ)

- పై ఆటలు ఆడినచో కండర శక్తి, కండరబలం పెరుగుటకు సహాయ పడును. ఆడుతున్నపుడు భద్రతకు ప్రాధాన్యత నివ్వండి.
- నిర్ధారిత సమయం తరువాత కండర శక్తి, కండర బలం యొక్క నూతన ఆటలు మీ పర్యవేక్షణలోనే ఆడించండి.
- విద్యార్థులకు ఆటలద్వారా సులభంగా వ్యాయామ అలవాటును కలిగించే ప్రయత్నం చేయండి.

## సారళ్యతను (వంగే గుణాన్ని/స్ట్రెచ్చింగ్) పెంచే ఆటలు



వీపును విల్లులా వంచుట



కాళ్ళు ఎడంగా చాచుట

## సమన్వయ ఆటలు



వెనుకకు తిరిగి బంతి ఇవ్వడం/తీసుకోవడం



బంతిని పట్టుకొనుట లేక విసరుట


- శరీరరం యొక్క సార్యళ్యత (వంగేగుణం) పెంచేటువంటి వస్తువులతో బాటు, వస్తువులు లేక ఆడ గలిగే సమన్వయం యొక్క వివిధ కొత్త కొత్త ఆటలు తయారు చేసి వాటిని సంవత్సరాంతం కొనసాగునట్లు ప్రణాళిక చేయండి.

## వేగపు ఆటలు

### పరుగు పందెం



## సమతౌల్యపు (బ్యాలన్స్) ఆటలు



T శరీరస్థితి (T బ్యాలన్స్)



నెత్తిపై పుస్తకం పెట్టుకొని నడచుట

- పై వేగపు ఆటలు ఆడిస్తున్నపుడు మైదానంలో అడ్డంకులు లేకుండా జాగ్రత్త తీసుకోవాలి.
- మైదానంలో ఆటలు ఆడు స్థలం ఖాళీగా, సురక్షితంగా ఉందా చూడండి. అదేవిధంగా సమతౌల్యపు ఆటలు ఆడిస్తున్నపుడు సమతౌల్యం కోల్పోయి పడిపోయే స్థితిలో ఏ జాగ్రత్తలు తీసుకోవాలో ఆటలు ఆడించే ముందే విద్యార్థులకు వివరించండి.

## 3.5 వివిధ పందెములు



వేగంగా నడిచే పందెం



బాతు నడక పందెం

## 3.6 చిన్న ఆటలు



ఫుటబాల్



బంతిని నెట్టుతూ తీసుకెళ్ళుట

- జట్టుకు వ్యతిరేకంగా జట్టు లేక ఒకరికి వ్యతిరేకంగా ఒకరు ఇలా వివిధ పరుగు పందేలను ఏర్పాటు చేయండి. ప్రారంభ మరియు అంతిమ రేఖలను మొదటనే నిశ్చయించండి.
- పరుగు పందెం జరుగుతున్నపుడు విద్యార్థులు నియమ భంగం చేయకుండా చాలా జాగ్రత్త వహించండి. గెలిచిన ఆటగానికి, జట్టుకు చప్పట్లతో, మాటలతో అభినందించండి. ఓడిన ఆటగాళ్ళను పాల్గొన్నందుకు అభినందించండి.
- ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ విద్యార్థులను వారి సామార్థ్యాన్ని బట్టి ఆటలలో, పరుగు పందెంలో పాల్గొనునట్లు చేయండి.

## నా కృత్యం


### నాకు నచ్చిన ఆట

◆ నచ్చిన ఆటలోని వస్తువుల చిత్రాలను గీయమని చెప్పండి. ఉదా. నచ్చిన ఆట క్రికెట్ దానికి అవసరమగు వస్తువులు బ్యాట్, బాల్, స్టంపులు మొదలగునవి.

NZWLDZ

# 4. కౌశల్యాత్మక ఉపక్రమాలు

## 4.1 జిమ్నాస్టిక్



ముందుకు పిల్లి మొగ్గ (పల్టీ కొట్టుట)



వెనుకకు పిల్లి మొగ్గ (పల్టీ కొట్టుట)

## నా కృత్యం



కాళ్ళు ఎడంగా ఉంచి ముందుకు పిల్లిమొగ్గ వేయుట

- పై ఉపక్రమాలను చేస్తున్నపుడు సరియైన స్థితికొరకు సహాయం చేయండి. సమతౌల్యం చెడకుండా, సరియైన పద్ధతిలో కాళ్ళు చేతులు తగిన స్థితిలోకి తెచ్చుటకు సహాయం చేయండి. సరియైన పద్ధతిలో కృత్యం చేసేవారిని ప్రశంసించండి.
- పై అంశాలు అందరు సరియైన విధంగా చేయుటకొరకు వారితో సాధన చేయించండి.

## 4.2 అథ్లెటిక్స్ ఉపక్రమాలు



గంతులు వేస్తూ ముందుకు వెళ్ళుట



ఉన్నచోటనే గంతులు



కాళ్ళు వెనుకకు మడచుకొంటూ పరుగెత్తుట



చేతులు చాచి గంతులు వేయుట


## నా కృత్యం

సాధన (ప్రాక్టీసు) చేయండి. చేశాక ✓ ఈ గుర్తు పెట్టండి.

| | | | |
|---|---|---|---|
| కాళ్ళు వెనుకకు మడచుకొంటూ పరుగెత్తుట | | ఎగురుకుంటూ ముందుకు వెళ్ళుట | |
| చేతులు చాచి గంతులు వేయుట | | ఉన్న చోటనే గంతులు వేయుట | |

- కాళ్ళ యొక్క వివిధ కదలికలు చేయించండి
- పై అంశాలు అందరు సరియైన విధంగా చేయుటకొరకు వారితో సాధన చేయించండి. వేగంతో ఆడే వివిధ ఆటలను నిర్వహించండి.

## 4.3 క్రీడా కౌశల్యాలు



గోడకు కొట్టిన బంతిని పట్టుకొనుట



విసిరిన బంతిని పట్టుకొనుట



రింగ్ పట్టుకొనుట



బంతిని విసురుట మరియు పట్టుకొనుట

- బంతిని విసురుట, పట్టుకొనుట, అడ్డగించుట, కొట్టుట మొదలగు క్రీడా కౌశల్యాలను ప్రదర్శిస్తున్నపుడు శరీర స్థితి సరిగా ఉండాలి.
- పై క్రీడా కౌశల్యాలు అందరు సరియైన విధంగా చేయుటకొరకు వారితో సాధన చేయించండి.

## 4.4 మానవ గోపురాలు (సూచ్యగ్రస్తంభాలు)











- మీ కాల్పనికతతో వివిధ మానవ గోపురాలను నిర్మించండి. గోపురాల క్రింద ఉన్న పిల్లలపై పడుభారం వారు భరించ గలిగేంత ఉండునట్లు చూడండి. మీ ఎదుటనే సాధన చేయించండి. మానవ గోపురాలను వాద్యబృందంతోబాటు ప్రదర్శించవచ్చును.

JBWV4D

# 5. వ్యాయామం

## 5.1 ఉత్తేజక వ్యాయామాలు



మెడ ముందుకు–వెనుకకు–ఎడమకు మరియు కుడికి వంచుట



నడుము నుంచి ముందుకు–వెనుకకు–ఎడమకు మరియు కుడికి వంగుట



నడుము త్రిప్పుట



వంగి కాళ్ళను తాకుట



భుజాలు, మణికట్టును త్రిప్పుట

- ఉత్తేజక కదలికలు చేస్తున్నపుడు సరియైన దుస్తులు వేసుకున్నారా అనునది చూడండి. అవసరానికి మించిన చాచడం చేయమని నిర్బంధం విధించకండి. సరియైన విధంగా చాచడం చేయడం వలన అవయవాలు సారళ్యంగా అవుతాయని వారి దృష్టికి తెండి. సరియైన పద్ధతిలో శరీరస్థితి ఉందా అను విషయంపై శ్రద్ధ వహించండి.

## 5.2 సూర్యనమస్కారం




◆ సూర్యనమస్కారం మరియు వివిధ శరీర స్థితులను సరియైన విధంగా చేయించండి.

## 5.3 తాళబద్ధ వ్యాయామం

### 1వ ప్రకారం (విధానం) గాలిబుడగలతో కవాతు




మూల స్థితి 1 2 3 4

### 2వ ప్రకారం బంతితో కవాతు



మూల స్థితి 1 2 3 4

### 3వ ప్రకారం కర్రతో కవాతు



మూల స్థితి 1 2 3 4

### 3వ ప్రకారం రుమాలుతో కవాతు



మూల స్థితి 1 2 3 4

- పై చిత్రాలలో తాళబద్ధ వ్యాయామం/కవాతు యొక్క కొన్ని ప్రకారాలు ఇవ్వబడినవి. మీ వెసులుబాటును బట్టి వివిధ ప్రకారాలు చేయించండి.
- మీ కాల్పనికతను ఉపయోగిస్తూ కొత్త ప్రకారాలు నేర్పించి వానిని ప్రదర్శన కోసం ఉపయోగించవచ్చును.

## 5.4 వివిధ శరీర స్థితులు




















- యోగాభ్యాసపు పూర్వ తయారీగా వివిధ శరీర స్థితులను చేయించండి. విద్యార్థులకు సాధ్యమయ్యేంత చాచడం, బలాన్ని ఉపయోగించడం చేయమని సూచించండి.
- యోగాభ్యాసంలోని నియమాల గురించి వివరించండి.

## 5.5 గతినిరోధక (ప్రతిష్టంభన) మాలిక





- వివిధ కదలికలు, కౌశల్యాలను ఉపయోగించి వివిధ రకాల గతిరోధ (ప్రతిష్టంభన) మాలికలు మరికొన్నింటిని ఊహించి తయారు చేయండి.

W8IPT9

# 1. అవసరానుగుణ్య ఉపక్రమాలు

## (1) సంస్కృతి, కార్యజగత్తు పరిచయం

### 1.1 తరగతి అలంకరణ




### నా కృత్యం

రంగవల్లికలు

ఆకుల నగిషీలు

- జట్టు తయారు చేసి పనిని పంచండి. స్వచ్ఛతను పాటించండి. ప్రతి ఒక్కరికి తరగతి అలంకరణకై అవకాశం కల్పించండి.
- ఖాళీ స్థలంలో రంగవల్లులు, ఆకుల నగిషీలను గీయమని చెప్పండి.

## 1.2 దినవిశేషం




ఒకటి, రెండు, మూడు, నాలుగు, మొక్కలు నాటిన పచ్చని నేలగు
ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది; పెరిగిన చెట్లే పెద్ద వనమగు

## నా కృత్యం

| | | | |
|---|---|---|---|
| 11 ఏప్రిల్ మహాత్మా ఫులె జయంతి | | 2 అక్టోబర్ మహాత్మా గాంధి జయంతి | |
| 5 సెప్టెంబర్ ఉపాధ్యాయ దినోత్సవం | | 14 నవంబరు బాలల దినోత్సవం | |

- సామూహిక లేక తరగతి స్థాయిలో దిన విశేషాలను జరుపండి.
- మీ పాఠశాలలో జరుపబడు దిన విశేషాలను (పేర్లు) ఖాళీ గడులలో రాయండి.

## 1.3 కార్యజగత్తు (శ్రమ ప్రపంచం)





### నా కృత్యం

పై వృత్తి కోసం అవసరమగు వస్తువుల చిత్రాలను గీయండి.

- పరిసరాలలోని చిన్న పరిశ్రమలను పరిచయం చేయండి.

## 1.4 పరిసరాలలోని పరిశ్రమల పరిచయం




















- చిత్రాలలోని పరిశ్రమలకు సంబంధించిన వివరాలు ఇవ్వండి. ఉదా., చేతిమగ్గం, మరమగ్గం, వార్తాపత్రికల అమ్మకందారు, పండ్ల అమ్మకందారు, అప్పడాలు, పచ్చళ్ళ పరిశ్రమ, పూలదండల అమ్మకందారు, మట్టిపని కుట్టుపని చేయువారు తాళం చెవుల తయారీ మొదలగునవి.

## (2) జల సాక్షరత




### వాన

రివ్వు రివ్వున గాలి వీచెను
చిటపట చిటపట చినుకులు కురిసెను
కొండలు తడిసెను కోనలు తడిసెను
నిండుగ విచ్చెను నెమలి పింఛము
జల జల జల జల జడివాన కురిసెను
వాగులు వంకలు పొంగిపొరలెను
వాకిట నిలిచెను నీరు
వాటిలో పడవల జోరు
పిల్లల ఆటలతో పుడమి మురిసెను
జలజల జలజల జడివాన కురిసెను

మరాఠీ మూలం – ఉత్తమ సదాకాళ్

- వాన కురుస్తున్నపుడు ఏమేమి జరుగునో పరిశీలించమని చెప్పండి.
- పరిశీలన ప్రకారం గేయం పంక్తులను పెంచిన అభ్యంతరం లేదు.

## 2.1 చిత్రకథ / చిత్ర పఠనం




## నా కృత్యం


రంగులు నింపండి

# నీరు అంటే జీవనం


- చిత్ర పఠనం చేసి నీరు దాని ఉపయోగాల గురించి వివరించండి. నీటికి సంబంధించిన కథలు చెప్పండి.

## 2.2 నీటిని నిలువ చేయుట







## నా కృత్యం

### నీటిని తీసుకొనే పద్ధతి





సరియైన కృత్యం కొరకు ✓ మరియు సరికాని కృత్యం కొరకు ✗ ఇలా గుర్తు పెట్టండి.


- నీటిని ఎలా నిలువ చేస్తారో, అదే విధంగా నీటిని ఏ విధంగా సరిగా ఉపయోగించుకోవాలో చెప్పండి.

## 3. విపత్తు నిర్వహణ

ప్రకృతి వైపరీత్యాలు









### నా కృత్యం


**నేల, నీరు, కొండలు, వృక్షములు, పశుపక్షులు, మనుషులు, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, ఆకాశం, ఎడారులు వీటిలో ఏదేని అంశాన్ని ఎన్నుకొని చిత్రాన్ని గీయండి, రంగులు నింపండి.**

◆ ప్రకృతి అంశాలు మరియు వైపరీత్యాల గురించి పరిచయం చేయండి.

955JI5

# 2. అభిరుచిపూరక ఉపక్రమాలు


## 1. సాధారణ రాఖీ





## నా కృత్యం




- అందుబాటులోనున్న వస్తువులతో సాధారణ రాఖీ తయారు చేయించండి. వస్తువులు మరియు వనరులు : కార్డ్ షీట్ పేపర్, రిబ్బన్, అలంకరణ వస్తువులు మొదలగునవి.

## 2. ఖాళీ అగ్గి పెట్టెలతో నమూనాలు



















L1RE81

- ఖాళీ పెట్టెలనుంచి ఒక వస్తువును తయారు చేయించండి. వస్తువులు, వనరులు : ఖాళీ పెట్టె, కాగితపు పట్టీలు, బంక మొదలగునవి.

# 3. కౌశల్యాధారిత ఉపక్రమాలు

## (అ) కాగితపు పట్టీల గాలి మరలు (గిరకలు)




- గాలి మరలను (గిరకలు) తయారు చేయించండి. వస్తువులు వనరులు : వివిధ రంగుల కాగితపు పట్టీలు, అగ్గిపుల్లలు మొదలగునవి.

## (బ) కాయల పొట్టు, గింజలు, ఎండిన ఆకులు, పూవులు అతికించి అలంకరణ వస్తువుల తయారీ.









- వివిధ వస్తువులను అతికించి అలంకరణ వస్తువులను తయారు చేయించండి. వస్తువులు మరియు వనరులు : సాధారణ కాగితం, ఎండిన ఆకులు, పూవులు, గింజలు, కాయలపొట్టు, బంక మొదలగునవి.

XXD8WW

# 4. ఐచ్ఛిక ఉపక్రమాలు

## (అ) ఉత్పత్తి రంగాలు (క్షేత్రాలు)

### (1) రంగం : ఆహారం

#### 1.1 పరిసరాలలోని తోటపని

- పరిసరాలలోని వివిధ స్థలాలను సందర్శించి అక్కడి చెట్లను, మొక్కలను పరిశీలించుట






#### నా కృత్యం

- పరిసరాలలో మొక్కల పెంపకం





◆ పరిసరాలలో లభించే చెట్ల వివరాలు ఇవ్వండి. పరిసరాలలో మొక్కలను నాటించండి.

## 1.2 కుండీలలో మొక్కల పెంపకం

వివిధ కుండీల పరిచయం



మట్టి కుండీలు



చెక్క కుండీలు



ప్లాస్టిక్ కుండీలు



సిమెంటు కుండీలు




పింగాణి కుండీలు



లోహపు కుండీలు

### నా కృత్యం

రంగులు నింపండి



◆ వివిధ రకాల, మాధ్యమాల కుండీలను పరిచయం చేయండి.

# నర్సరీ (వృక్ష సంవర్ధిని) సందర్శన







## నా కృత్యం

**కుండీలో మొక్కలు నాటు కృత్యాన్ని క్రమవారిగా చెప్పండి**





- పరిసరాలలోని నర్సరీని సందర్శించండి. మొక్కలు నాటడానికి ఏయే వస్తువులు ఉపయోగించబడతాయో వాటి గురించి వివరించండి.

కుండీలో మొక్కలు నాటుట



## నా కృత్యం

నర్సరీలోని నచ్చిన ఆకులు, పూవుల చిత్రాలు గీయండి.

- ఇంటిలోని వస్తువుల నుంచి చిన్న కుండీలు తయారు చేసి అందులో మొక్కలు నాటుట గురించి వివరించండి. ఉదా. ఐస్ క్రీం కప్, ఖాళీ డబ్బాలు మొదలగునవి


## 1.3 పండ్ల ప్రక్రియ

### (అ) వివిధ ఫలాలు.



## నా కృత్యం


పండ్ల రుచి చెప్పండి



- చిత్రాలలోని పండ్ల పేర్లు, రుచి, పండ్ల ఉపయోగం గురించి అడగండి.

## (బ) పండ్లు పండుట













◆ కాయలు, పండిన పండ్ల రుచి, రంగు గురించి అడగండి

## 1.4 చేపల పెంపకం

### ఉప్పు నీటిలోని చేపలు





### మంచి నీటిలోని చేపలు





### నదినీరు, సముద్రం నీరు కలిసిన అర్ధ ఉప్పు నీటిలోని చేపలు





## నా కృత్యం



- చేపల మార్కెటు (బజారు)ను సందర్శించి పరిశీలించమని చెప్పండి.
- ఉప్పు నీటిలోని చేపలు– సరంగా, సుర్మయీ మొదలగునవి ◆మంచినీటిలోని చేపలు– కట్లా, మృగళ్ (మరళ్), రోహు మొదలగునవి
- అర్ధ ఉప్పు నీటిలోని చేపలు– చనోస్, ములెట్ మొదలగునవి. ఈ చేపల వివరాలు తెలపండి.

## (2) రంగం: వస్త్రం

### 2.1 వస్త్రాల తయారీ

### (అ) సంభాషణ

(నానమ్మ ప్రత్తిని శుభ్రం చేస్తుంది. రాధ, రమణి, శుభమ్, సంకేత్‌లు వస్తారు.)



రమణి: నానమ్మా! నీవు ఏం చేస్తున్నావు? మాకు కథ చెప్పవా!

నానమ్మ: మీరు ప్రత్తిని శుభ్రం చేయుటలో నాకు సహాయం చేస్తారా? అట్లయితే నేను మీకు కథ చెబుతాను.

పిల్లలు: ఓ..! ఏం చేయాలి?

నానమ్మ: ఈ ప్రత్తిలోని గింజలు, పుల్లలు, ఎండిన ఆకులు తీయాలి. ఇదిగో తీసుకోండి ప్రత్తి....

(పిల్లలు ప్రత్తిని తీసుకొని దానిని శుభ్రపరుస్తారు)

నానమ్మ: శభాస్ పిల్లలూ! పదండి, మీకు నేనొక మంచి కథ చెబుతాను.




## (ఆ) కథాకథనం

ఒక అడవిలో రకరకాల జంతువులు నివసిస్తుండేవి. అవి ఒకదానికొకటి సహాయం చేసుకునేవి. మనుషులు అడవిలోని చెట్లను నరుకుతుండడంతో వాటికి భయం వేయసాగింది. అవి అన్ని ఒక చోట చేరి ఆలోచింపసాగాయి. అప్పుడే ఒక జింక పిల్ల పరుగెత్తుతూ వచ్చింది. అది చాలా భయపడి ఉంది.

దాని తల్లి అడగసాగింది, ''ఏంటి! ఏం జరిగింది?''. జింకపిల్ల అన్నది, ''అమ్మా! నేను ఎప్పుడు చూడని ఒక జంతువును చూశాను. అది అటు ఇటు తిరుగుతూ ఉంది. కొంచెం సేపటి తరువాత అది తన శరీరంపైనున్న దానిని విప్పి చెట్టుకు వ్రేలాడదీసి చెట్టు క్రింద నిద్రించింది.''

అది విని కోతి అన్నది, ''అరే! ఆ జంతువు మానవుడు. అతడు చాలా తెలివైనవాడు. మానవుడు ప్రత్తి పండిస్తాడు, దానికై జాగ్రత్త తీసుకుంటాడు, ప్రత్తినుంచి దారం తీస్తాడు. దానిని వస్త్రంగా తయారు చేసి శరీరంపై ధరిస్తాడు. చలి, గాలి, వాన నుంచి కాపాడుకొంటాడు.



◆ కథను సంభాషణగా రూపాంతరం చేసి దానిని నాటకీకరణ చేయించండి.

## (ఇ) పాటలు (గేయములు)





ఎర్రని చీర కట్టిందమ్మ
కుర్రోని బుగ్గను తుడిచిందమ్మ
తడిసిన జుబ్బా తొలగించింది
కొంగుతో మేను తుడిచింది ॥ 1 ॥

నానమ్మ చీరలు మెత్తన కదా
బొంతగ చేసి పడుకోరాదా
అక్క వేయును రంగుల గౌనులు
బడికి మాత్రము యూనిఫాములు ॥ 2 ॥





తాతయ్యవేమో తెల్లని పంచెలు
నాన్న వేయును చొక్కా ప్యాంట్లు
అన్నయ్య తొడిగెను క్రొంగొత్త అంగీ
నాకూ కావాలి అలాంటి అంగీ ॥ 3 ॥

### నా కృత్యం

చిత్రములు గీయండి

చొక్కా          ప్యాంట్          ఫ్రాక్

◆ పై గేయాన్ని లయబద్ధంగా పాడించండి.

## 2.2 ప్రాథమిక కుట్టుపని

### 1. బట్టల దుకాణం సందర్శన



### 2. వివిధ రకాల వస్త్రాల (బట్టల) పరిచయం.

పట్టికను చదివి బట్ట నమూనాను అతికించండి

| బట్ట రకం | ఉపయోగం | బట్ట యొక్క స్పర్శ మరియు గుణము | నమూనా |
|---|---|---|---|
| నూలు బట్టలు | ధోవతులు, చీరలు, పంచలు, బడిదుస్తులు, చిన్నపిల్లల దుస్తులు, చద్దర్లు, టోపీలు మొదలగునవి. | మెత్తన, ఉబ్బెత్తుగా ఉండి చెమటను గ్రహిస్తాయి | |
| పట్టు బట్టలు, సాటిన్, మఖ్‌మల్ మొదలగునవి | చీరలు, డ్రెస్, షర్ట్, నాటకంలోని దుస్తులు | మెరుస్తుంటాయి మృదువుగా ఉంటాయి | |
| ఉన్ని బట్టలు | స్వెటర్లు, శాలువలు, మఫ్లర్లు, చెవిటోపీలు, మేజోళ్ళు | గరుకుదనం, మెత్తదనం, ఉబ్బెత్తుగా ఉంటాయి | |


## 2.3 బొమ్మల పని

### (అ) ఆటవస్తువులలో బొమ్మల సేకరణ




### (బ) చేతి రుమాలుతో బొమ్మలు





- ఆటవస్తువులకు అవసరమగు వాటిని ఉపయోగించి బొమ్మలు తయారు చేయించండి.
- వస్తువులు, వనరులు: చేతి రుమాలు, బంతి, దారం, రంగులు, అలంకరణ వస్తువులు మొదలగునవి.
- చిన్న ప్రదర్శన ఏర్పాటు చేయండి.

## 2.4 కొబ్బరి నార అల్లిక



### కొబ్బరి చెట్టు

కొబ్బరి చెట్టు పొడవుగా ఉంటుంది. ఆ చెట్టుకు ఒక్క కొమ్మ కూడా ఉండదు. పై శీర్షాన పొడవైన ఆకుల గుంపు కనిపిస్తుంది. ఆ ఆకులను కొబ్బరి మట్టలు అంటారు.

కొబ్బరి మట్టల కుణుపుల్లో కొబ్బరి కాయలు వ్రేలాడుతూ ఉంటాయి. కొబ్బరి చెట్టును నారికేళ వృక్షం అని కూడా అంటారు. కొబ్బరి చెట్టు కాండం గుండ్రంగా, తెల్లనిగోధుమ వర్ణంలో ఉంటుంది.

ఒక చెట్టు నుంచి సంవత్సరానికి అరవైనుంచి ఎనభై కొబ్బరి కాయలు లభిస్తాయి. కొబ్బరి కాయలు తయారు కావడానికి పన్నెండు నుంచి పదమూడు నెలల సమయం పడుతుంది.

## నా కృత్యం

### పరిశీలించండి






- సాధ్యమైనచో కొబ్బరితోటను సందర్శింపజేసి చెట్టుభాగాలను చూపించండి.

# 3. రంగం: నివాసం

## 3.1 మట్టిపని


### (అ) మట్టిని జల్లించుట



### (బ) మట్టిని తడుపుట



### (క) మట్టితో వివిధ ఆకారాలను తయారు చేయుట



## నా కృత్యం



- మట్టిని జల్లించుట, మట్టిని నానబెట్టుట, మట్టితో ఆకారాలను తయారు చేయుట ఈ కృత్యాల గురించి మార్గదర్శనం చేయండి.
- సాధ్యమైనచో మట్టి పనులు చేయు కార్మికులను సందర్శించి ప్రత్యక్షంగా అనుభవం పొందండి

## 3.2 వెదురు పని, పేము పని

● వెదురు అల్లికల ప్రదర్శను సందర్శించుట



### నా కృత్యం



వెదురు నుంచి తయారు చేసిన వస్తువుల చిత్రాలు గీయండి

◆ చిత్రాల ద్వారా వెదురు ఉపయోగాలను తెలియజేయండి.

## 3.3 పూల మొక్కలు, సుశోభీకరణ మొక్కల పెంపకం

### 1. సువాసన గల పువ్వులు, సువాసనలేని పువ్వులు



## నా కృత్యం

- పూల దండలు లేక పుష్పగుచ్ఛాలను తయారుచేయుట





- రకరకాల పూల రెమ్మలు, చెట్ల ఆకులు సేకరించి వాటిని నోటు పుస్తకంలో ఎండబెట్టండి. ఎండిన తరువాత అతికించమని చెప్పండి.
- గులాబి, కనకాంబరం, మందారం, అరటి, చేమంతి, మల్లె, బంతి, నిశిగంధ మొదలగు పూవుల రంగులను, పేర్లను గుర్తించమని చెప్పండి.

## (క) ఇతర రంగాలు

**వ్యవసాయ పూరక వృత్తులు (పశువుల, పక్షుల పెంపకం)**

**చిత్రాల సహాయంతో గడి-నుడి పూరించుట**

| | | | | |
|---|---|---|---|---|
| | | | | |
| | క | | | దె |
| | | | ద్దు | |
| | | లు | | |
| | | | | డి |

- చిత్ర ప్రహేళిక అనగానేమిటో పిల్లలకు అవగాహన కలిగించండి. జంతువుల గురించి సమాచారం అందించి సాధు జంతువులు, వాటి ఉపయోగాలను తెలపండి.
- చిత్రములపై గల జంతువుల పేర్లను అడగండి. వానిని బట్టి చిత్రప్రహేళిక పూరింపజేయండి

GCRMXE

# 5. సాంకేతిక పరిజ్ఞాన రంగం

## (అ) సమాచారం మరియు ప్రసార సాంకేతిక పరిజ్ఞానం

**కంప్యూటర్ పరిచయం**

### కంప్యూటర్ భాగాలు:



మానిటర్



సి. పి. యు.



ప్రింటర్



స్పీకర్



కీబోర్డ్



మౌస్

---

### జీబ్రా క్రాసింగ్






**రోడ్డు దాటుతున్నప్పుడు జీబ్రా క్రాసింగ్‌ను ఉపయోగించండి.**

- కంప్యూటర్ ముఖ్య భాగాలు, బాహ్య సాధనాలను పరిచయం చేయండి. కంప్యూటర్ యొక్క వివిధ భాగాల చిత్రాలను సంగ్రహింపజేయండి.
- జీబ్రా క్రాసింగ్ విషయంపై ప్రయోగం చేయించండి

T9DHMA

# 1. చిత్రం

## 1.1 రేఖలు గీయుట



గీస్తున్నాము గీస్తున్నాము ।
బొమ్మలు మేము గీస్తున్నాము ॥

మందలించబోవలదిక మమ్ము ।
బొమ్మలు మేము గీస్తున్నాము ॥


ఆడుదాం చేద్దాం నేర్చుకొందామన్నీ ।
ఇకముందున్నవి పొగడ్తలన్నీ ॥


గీస్తున్నాము గీస్తున్నాము ।
బొమ్మలు మేము గీస్తున్నాము ॥

## నా కృత్యం

- నచ్చిన విధంగా గీతలు గీయమని చెప్పండి. ఆ గీయటంలో వృత్తం, త్రిభుజం లేక చతుర్భుజం వంటి బాహ్య ఆకారాలను గీయమని చెప్పండి. అందులోని కొన్ని ఆకారాలను రంగులతో నింపమని చెప్పండి.

- రేఖలు గీయడం ద్వారా ఆకారాల నిర్మాణం





- రంగు రంగుల పెన్సిళ్ళు, రంగు రంగుల సుద్ద ముక్కలు, రంగు రంగుల పెన్నులు, స్కెచ్ పెన్నులు











- నచ్చిన విధంగా రేఖలు గీయమనండి. ఆ తరువాత సరియైన చోట నచ్చినట్లుగా బిందువులు గీసి పై విధంగా నూతన నిర్మాణం చేయించండి.
- రంగు రంగుల పెన్సిళ్ళు, రంగు రంగుల సుద్ద ముక్కలు, రంగు రంగుల పెన్నులు, స్కెచ్ పెన్నులు లేక ఇతర మాధ్యమాలను ఉపయోగించి పై విధంగా రేఖలను గీయించండి.

## 1.2 బిందువుల గమ్మత్తు

అంకెల క్రమంలో బిందువులను కలపండి





తగినన్ని బిందువులను కలిపి ఆకారం తయారు చేయండి. రంగులు వేయండి.






### నా కృత్యం

- సరియైన క్రమంలో బిందువులను కలపమని చెప్పండి. ఒక చిత్రం తయారగును. ఆ ఆకారాన్ని గుర్తించి దాని పేరు చెప్పండి.
- అవసరాన్ని బట్టి బిందువులను గీసి వాటిని మనసులోనే కలపమని చెప్పండి. ఒక కొత్త ఆకారం తయారు అవుతుంది అందులోని కొన్ని ఆకారాలకు రంగులు వేయించండి.

## 1.3 రేఖల గమ్మత్తు




### రేఖలతో వివిధ ఆకారాలు



## నా కృత్యం

◆ కొన్ని రేఖల ఆకారాలు ఇవ్వబడినవి. ఆ విధంగా రేఖల అభ్యాసము చేయించండి. పై విధంగా రేఖల నుంచి కొన్ని ఆకారాలను నిర్మించవచ్చును. వీటికంటే భిన్నమైన ఆకారాలను కూడా పిల్లల ద్వారా గీయించండి.


## 1.4 ముద్రణ పని మరియు అతికింపు పని

- ఆకుల ముద్రణ పని






- గరుకైన తలం యొక్క ముద్ర









- అతికించే పని (కోలాజ్)








- వేరు వేరు ఆకుల వెనుక భాగానికి రంగు పులిమి కాగితంపై ముద్ర వేసే పని చేయించండి.
- తెల్లని పలుచని కాగితం కింద గరుకైన తలం కలిగిన వస్తువులను ఉంచండి. (ఉదా. చాప (చటాయి), చెట్టు బెరడు ముక్క మొదలగునవి.) ఆ ఆకారంపై పెన్సిల్ లేక క్రేయాన్‌లతో రుద్ది ముద్రణ పొందమని చెప్పండి
- ఫలములు లేక కాయగూరల సులభ ఆకారాలను గీసి రంగు కాగితం చేతితోనే చించి అతికింపు పనిని (కోలాజ్) చేయించండి.

## 1.5 సులభ ఆకారాలు


- వృత్తం, త్రిభుజం, చతుర్భుజం వీటిపై ఆధారపడిన వస్తువుల ఆకారాలు.



- పరిచిత వస్తువుల సులభమైన ఆకారాలు



- ప్రకృతిలోని అంశాల సులభమైన ఆకారాలు ఆకులు, పూలు మొదలగునవి.



- ◆ వృత్తం, త్రిభుజం, చతుర్భుజం వీటిపై ఆధారపడిన కొన్ని వస్తువుల ఆకారాలను పై విధంగా గీయమని చెప్పండి. ఇవ్వబడిన ఆకారాల కంటే భిన్నమైన ఆకారాలను గీయమని చెప్పండి.
- ◆ పరిచిత వస్తువుల ఆకారాల అభ్యాసం చేయించండి. పై విధంగా ఆకారాలను గీయమని చెప్పండి.
- ◆ ప్రకృతిలోని కొన్ని ఆకారాలను పరిశీలించి ఆ ఆకారాలను గీయమని చెప్పండి.

## నా కృత్యం


**నేను గీసిన సులభమైన ఆకారాలు**

- ఆకారాల సాధన చేయించండి. సులభ ఆకారాలను గీయమని చెప్పండి.

## 1.6 రంగు పని


• కొన్ని రంగుల పరిచయం

ఎరుపు పసుపు నీలం పచ్చ నారింజ ఊదా తెలుపు నలుపు




• రంగులు మరియు పూవులు, పండ్ల జతలు





### నా కృత్యం

రంగులు నింపుట




◆ రంగుల పేర్లను అడుగుట

◆ ప్రకృతిలో వివిధ రంగులు ఉన్నాయి. అందులో కొన్ని రంగులు పరిచయం కావటం కోసం రంగులు, వస్తువుల రంగులను కేవలం పరిశీలించుటయే ఆశించనైనది.


◆ ఇవ్వబడిన చిత్రంలో నచ్చిన విధంగా రంగులు నింపమని చెప్పండి.

## 1.7 సులేఖనం



◆ అక్షరాలు అందంగా రాయడం కొరకు చిన్నతనం నుంచి అభ్యాసం చేయటం అవసరం. పై విధంగా కొన్ని రేఖలను సరియైన విధంగా అభ్యాసం చేయించండి.

## 1.8 నా చిత్రాలు



◆ పై స్థలంలో విద్యార్థులను నచ్చిన విధంగా చిత్రాలను గీయమని చెప్పండి.

65ZCC6

# 2. శిల్పం

## 2.1 కాగితపు పని

- పడవ తయారు చేయుట


1


2


3


4


5


6


7


8


9


10


11


12

13



- కాగితాలను పరిచయం చేయండి. ఉదా.: గాలిపటం కాగితం, నున్నని కాగితం, క్రాఫ్టు కాగితం, టింటెడ్ పేపర్, ఖాకీ కాగితం మొదలగునవి.
- మడత పని, అతికించే పని ఈ కృత్యాలను పై విధంగా చేయించండి.

## ● పెన్ స్టాండ్ తయారు చేయుట


1



2


3


4


5


6


7


8


9


10


11

- పాతబడిన రంగు కాగితాల నుంచి పెన్ స్టాండ్ తయారు చేయించండి.
- తయారైన వస్తువులను ఉపయోగించమని చెప్పండి.

## 2.2 మట్టిపని

**1. గుండ్రని ముద్దలు తయారుచేసి వాటితో పూవులు తయారు చేయుట**





**2. మట్టి కమ్మీలను తయారుచేసి వాటితో త్రిభుజం, చతుర్భుజం, వృత్తాకారాలను తయారుచేయుట**





**3. చతుర్భజ బిళ్ళలపై చిత్రాకృతులను తయారు చేయుట**





**4. పండ్ల యొక్క సులభమైన ఆకారాలు**







- పరిసరాలలో సహజంగా లభించే మట్టిని తీసికొని దానిని నీటితో కలిపి పిసికించండి. దాని నుంచి వివిధ ఆకారాలను తయారు చేయించండి.
- చిత్రాకృతుల నిర్మాణం చేయుట కొరకు పై విధంగా ఇతర వస్తువులను ఉపయోగించి నగిషీ పనులను చేయించండి. ఉదా.: పెన్ను మూత, రిఫిల్ మొదలగునవి.

I2L722

# 3. గానం

## 3.1 బాలగేయాలు



పిల్లికి ఎలుకతో చెలిమి కుదిరింది
వాటి చెలిమికిక సెలవేడుంది ॥ 1 ॥
ఎలుక పిల్లి జంటగ షికారుకెళ్ళాయి
తీయతీయని పండ్లను తెచ్చాయి ॥ 2 ॥
అదిగో చూడు పిచ్చుక ఉడుతలు వచ్చాయి
చూస్తుండగనే అన్నియు ఒకచో గుమిగూడాయి ॥ 3 ॥
పండ్లను చూడగ అందరి నోళ్ళూరాయి
ముందుగ ఎర్రని కర్బూజాను తిన్నాయి ॥ 4 ॥
పండ్లను తింటూ సంతోషంతో త్రుళ్ళాయి
ఆడుతూ పాడుతూ అన్నీ ఇండ్లకు వెళ్ళాయి ॥ 5 ॥







◆ బాలగేయాలను లయబద్ధంగా పాడించండి.

## 3.2 సమూహ గేయం

మొక్కలు మనము నాటెదము

పరిసర శుభ్రత పాటించెదము

నందనవనము నిర్మించెదము

శుభ్రత మహత్తు తెలిపెదము

ఆరోగ్యాన్ని పొందెదము

పరిసర శుభ్రత పాటించెదము || 1 ||

తడి చెత్తను వేరుగ చేసెదము

పొడి చెత్తను వేరుగ చేసెదము

చెత్తను కుండీల్లో వేసెదము


పరిసర శుభ్రత పాటించెదము || 2 ||


ఒక్కొక్క మొక్కను నాటెదము

తప్పక నీటిని పోసెదము

చక్కగ తోటలు పెంచెదము

పరిసర శుభ్రత పాటించెదము || 3 ||









◆ సమూహ గేయాలను (స్వర) లయబద్ధంగా పాడించండి

## 3.3 స్వరముల పరిచయం

1

స రి గ మ ప ద ని స

స ని ద ప మ గ రి స

2

సస రిరి గగ మమ పప దద నిని సస

సస నిని దద పప మమ గగ రిరి సస



◆ స్వర గేయాలను స్వర లయబద్ధంగా పాడించండి.

UY81QX

# 4. వాదనం

## 4.1 శబ్దముల పరిచయం



ఎండిన కాయలు (గుల్‌మొహర్, తుమ్మ, వేరుసెనగ)



తాంబాళము (పిండి పిసికే పళ్ళెం), పళ్ళెం, గిన్నె మొదలగునవి




ఖాళీ డబ్బా

◆ వాదనం కొరకు కేవలం వాయిద్యాలు ఉండవలెననిలేదు. అందుబాటులోనున్న ఏదేని వస్తువుపై కొట్టినప్పుడు శబ్దం సులభంగా వస్తుంది. ఈ విధమైన వాదనం కూడా గానం కొరకు ఉపయోగించుకొనవచ్చును.


## 4.2 వాయిద్యాల పరిచయం




తంబుర




తాళాలు




తార్పా



మద్దెల (ఢోలక్)



కంజరి



మద్దెల (ఢోలకీ)

## నా కృత్యం

### చేతులతో చప్పట్లు (సాధన)



**1వ ప్రకారం: 1–2, 1–2, 1–2, 1–2,**

**2వ ప్రకారం: 1–2, 123, 1–2, 123,**

**3వ ప్రకారం: 123, 1–2, 123, 1–2,**

**4వ ప్రకారం: 123, 123, 1–2–3,**

- చిత్రంలో వాయిద్యాలను పరిశీలించమని చెప్పండి. పరిసరాలలో సులభంగా లభ్యమయ్యే వాయిద్యాలను పరిచయం చేయండి.
- చేతులతో చప్పట్ల ప్రకారాలను అవగతం చేయించండి. ప్రత్యక్షంగా కృత్యం చేయించండి.

## 4.3 ఇతర శబ్దాలు (ధ్వనులు)




ఎడ్లబండి




గుర్రపు బండి




ట్రక్కు



జీపు



రిక్షా



మోటారు సైకిలు

- పరిసరాలలోని వివిధ వాహనాల శబ్దాలను పరిచయం చేయించండి. శబ్దాల అనుకరణ చేయించండి.

## 4.4 వాయిద్యాల చిత్రాలను అతికించండి.

◆ సులభంగా లభ్యమయ్యే వాయిద్యాల చిత్రాలు సేకరించి వాటిని అతికించమని చెప్పండి. వాటి పేర్లను అడగండి.

QA8AGB

# 5 నృత్యం

## 5.1 వివిధ కదలికలు (చేతులు, కాళ్ళ లయబద్ధ కదలికలు)



చల్ల చిలుకుట



గడియారంలోని లోలకం



తొండం కదలించుట



ఊయల ఊగుట (వేగం, లయ)

- చల్ల చిలుకుట, గడియారంలోని లోలకం, ఊయల ఊగుట, ఏనుగు తొండం కదలికలు మొదలగు కదలికలను పరిశీలించమని చెప్పండి.
- చేతులు కాళ్ళతో లయబద్ధ కదలికలు చేయించండి.

## 5.2 నడచుట



గుర్రం నడక



మందగమనం



సైనికుల మాదిరిగా



త్రీవీగా



ఆదరబాదరగా

## 5.3 నమస్కారం



చేతులు జోడించి నమస్కారం,




వంగి నమస్కారం



సల్యూట్

- నడక మరి నమస్కారాల రకాలను పరిశీలించమని చెప్పండి. ఆ విధంగా కదలికలను చేయించండి.

## 5.4 గంతులు వేయడం



కేంగరు గంతులు



కేంగరు లాగా గంతులు



పక్షుల గంతులు



ఒక కాలిపై గెంతుట

◆ కంగారు గంతులు, పక్షుల గంతులు, ఒక కాలిపై గెంతుట ఈ కదలికలను పరిశీలించమని చెప్పండి. లయబద్ధంగా కదలికలను చేయించండి.

## 5.5 అభినయ నృత్యం

- బాలగేయానికనుగుణంగా నృత్యం చేయుట

రంగురంగుల పక్షులు లక్షణముగ
ఒకరి దుస్తులు తీసి మరొకరికేసి
చూసుకొన్నవి వేడుక చేసుకొనుగ
గొప్ప ఆనందము నవియు కోరుకొనుచు



కొంగ తన దుస్తులను కాకి కొరకు యివ్వ
వెంటనే వానినా కాకి వేసుకొనియె
తెల్లనైన దుస్తులలోన నల్లకాకి
డాక్టరుగ కనిపించె స్పష్టమ్ముగాను!





కోడి నెమలి పింఛము కోరుకొనుచు
ఎత్తుకొని వెళ్ళి ధరియించి హత్తుకొనగ
బరువు నోపక ఆ కోడి పడను క్రింద
మట్టిలో బడి పింఛము మలినమయ్యె



చెలిమి కుదరక నెవరితో చిన్నబోయి
అచటనొక పిచ్చుక చాల నిరాశ చెందె
బూడిద తెలుపు రంగులే ముద్దుగొలుప
పిచ్చుకకు సంతసమ్మిక వేరు కలదె!





◆ బాలగేయాలపై అభినయ నృత్యం ప్రదర్శింప జేయండి.

36U567

# 6. నాట్యం

## 6.1 అభినయం యొక్క పరిచయం

### కృత్యములను అభినయించుట



నిద్రించుట



భుజించుట

కోపం ఎవరికి వద్దు

ఒక చోట కూర్చుంటే ముద్దు

**ఆడుదాం చేద్దాం నేర్చుకొందాం**

నవ్వుతూ హాయిగా ఉందాం



నవ్వుట



కోపగించుట



ఏడ్చుట

- నిత్యజీవనంలోని వివిధ కృత్యాల అభినయం ద్వారా నాటకం యొక్క ప్రాథమిక పరిచయం చేయించండి. కృత్యాలు చేయించండి.

## 6.2 వాచక అభినయం



బిగ్గరగా మాట్లాడుట



తగ్గు స్వరంతో మాట్లాడుట



మొబైల్‌లో మాట్లాడుట



బొమ్మను గారాబం చేయుట



కాయగూరల వ్యాపారివలె అభినయం

- పైన కొన్ని వాచక అభినయాలు ఇవ్వబడినవి. ఆ ప్రకారం విద్యార్థులచే తరగతి గదిలో అభినయం చేయించండి.

## 6.3 సమైక్య ప్రదర్శన









**జంతువులు లేక పక్షులు వాటి మధ్య సంభాషణ**

- పక్షులు లేక జంతువులు పరస్పరం ఏం మాట్లాడుకొంటాయో ఊహించి సంభాషణ తయారు చేయమని చెప్పండి.
- అభినయం ద్వారా కథ చెప్పమని ప్రోత్సహించండి.

## 6.4 తరగతి రంగస్థలం



పరదా (తెర)



రంగస్థలం మరియు ప్రేక్షకాలయం

## 6.5 నేపథ్యం



ఇల్లు



చెట్టు

- తరగతిలోని విద్యార్థుల ద్వారా పరదా, రంగస్థలం, ప్రేక్షకాలయం పై విధంగా నిర్మింప జేయండి
- పరిసరాలలోని అంశాలను పరిశీలించి విద్యార్థులను దృశ్యాలు సిద్ధం చేయమని చెప్పండి.

F3FYV3

किशोर किशोर

# किशोरची वर्गणी भरा आता ऑनलाइन!

## वार्षिक वर्गणी ८० रुपये (दिवाळी अंकासह)

पुढील वेबसाईटला भेट द्या. www.kishor.ebalbharati.in

**किशोर: ज्ञान आणि मनोरंजनाचा अद्भुत खजिना**

**बालभारतीचे प्रकाशन**

महाराष्ट्रातील मुलांचे सर्वांत लोकप्रिय मासिक

४८ वर्षांची अविरत परंपरा



संपर्क : ०२०-२५७१६२४४

पाठ्यपुस्तक मंडळ, बालभारती मार्फत इयत्ता १ ली ते १२ वी ई-लर्निंग साहित्य (Audio-Visual) उपलब्ध...

- शेजारील Q.R.Code स्कॅन करून ई-लर्निंग साहित्य मागणीसाठी नोंदणी करा.
- Google play store वरून ebalbharati app डाऊनलोड करून ई लर्निंग साहित्यासाठी मागणी नोंदवा.

www.ebalbharati.in, www.balbharati.in

ebalbharati

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె.

खेळू करु शिकू इ.२ री (तेलुगु माध्यम)

₹ 57.00

